

సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 274 పేజీలు: 8 శుక్రవారం 14-2-2025 వెల: 5/రూ -



## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606


## తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

### స్వామిమలై క్షేత్రంలో స్వామినాథన్ దర్శనం



తంజావూరు: దక్షిణ భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తన పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు చేరుకున్నారు. కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి వెళ్లిన ఆయన.. శ్రీ స్వామినాథ స్వామిని దర్శించుకున్నారు.. స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం చుట్టారు. కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు.. ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై..

2లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



- కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం
- కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్
- ఇటీవల సీఎం బీరేన్ రాజీనామా
- తదుపరి సీఎం అభ్యర్థి ఎంపికపై బీజేపీలో కుదరని ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో

2లో



# వల్లభనేని వంశీ అరెస్టు..

### 14 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్

### వంశీని ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

2లో

- హైదరాబాద్ రాయదుర్గంలోని తన నివాసంలో అదుపులోకి..
- రోడ్డు మార్గంలో విజయవాడ తరలింపు
- పటమట పోలీసుస్టేషన్ వద్ద పోలీసుల హైడ్రామా
- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి, దాడిచేశారనే ఆరోపణలు
- బీఎన్ఎస్ క్లాజ్ 140 (1), 308, 351 (3) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు
- వైద్య పరీక్షలకు ప్రభుత్వాస్పత్రికి తరలింపు
- అర్ధరాత్రి కోర్టులో హాజరుపర్చిన పోలీసులు.. 2 గంటల వరకూ కొనసాగిన వాదనలు

కోనేరు సెంటర్ (మచిలీపట్నం): కృష్ణాజిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు గురువారం ఉదయం హైదరాబాద్‌లో నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేశారు. ఉదయం ఏడు గంటలకు అయన్ను అదుపులోకి తీసుకుని విజయవాడకు తరలించారు. రెండేళ్ల క్రితం గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్, దాడి చేశారనే ఆరోపణలతో పోలీసులు ఆయనపై బీఎన్ఎస్ క్లాజ్ 140 (1), 308, 351 (3) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. అంతకుముందు.. ఉన్నతాధికారుల

## ఫ్యూచర్ సిటీలో మైక్రోసాఫ్ట్

# ఏఐ ఎక్సలెన్స్ సెంటర్



- ఏఐ పాఠాలు.. ఉద్యోగులకు శిక్షణ: సీఎం రేవంత్
- 500 ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు తర్ఫీదు: సీఎం రేవంత్‌రెడ్డి
- ఏఐ ఫౌండేషన్ అకాడమీ 'అడ్వాంటేజ్ తెలంగాణ' ద్వారా నిర్వహణ
- పరిపాలన, ప్రజాసేవలోనూ కృత్రిమ మేధ వినియోగం
- గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త భవనాన్ని ప్రారంభించిన సీఎం
- ప్రభుత్వ భాగస్వామ్యంతో 3 కార్యక్రమాలు: మైక్రోసాఫ్ట్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం, మైక్రోసాఫ్ట్ సంస్థ భాగస్వామ్యంతో ఏర్పాటైన ఏఐ ఫౌండేషన్ అకాడమీ 'అడ్వాంటేజ్ తెలంగాణ'కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శిక్షణ ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

2లో

## 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

- అధినేత అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- పార్టీ రజతోత్సవాల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపై చర్చించనున్న నేతలు
- పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్న మాజీ సీఎం

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సుదీర్ఘ విరామం తర్వాత ఈ నెల 19న పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు రానున్నారు. పార్టీ ఆవిర్భవించి ఈ ఏడాది ఏప్రిల్‌కు 25 ఏళ్లు కానుంది.



2లో



## టీడీపీలో చేరిన మాజీ మంత్రి ఆళ్లనాని

- సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి ఆళ్లనాని
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు.

2లో



## పార్లమెంట్ ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు..

- నిరసలన మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
- విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా
- వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం
- గందరగోళం మధ్య సభ వాయిదా

# టీడీపీలో చేరిన మాజీ మంత్రి ఆళ్లనాని

(మొదటి పేజీ తరువాయి)

**ఉండవల్లి ప్రతినిధి:** మాజీ మంత్రి ఆళ్ల నాని టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి ఆళ్ల నానిని సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మంత్రి పార్థసారథి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, సీనియర్ నేత సుజయ్ కృష్ణ రంగారావు, పాల్గొన్నారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం గురువారం రాష్ట్రపతి పాలన విధించింది. ఈ మేరకు కేంద్ర హెూంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 9న సీఎం బీరేన్ సింగ్ రాజీనామా సమర్పించటం, ఆ వెంటనే గవర్నర్ నివేదిక రాష్ట్రపతికి చేరటం వెంట వెంటనే జరిగిపోయాయి. 'మణిపూర్ గవర్నర్ అందజేసిన నివేదికతోపాటు ఇతర నివేదికల సమాచారం పరిశీలించాక, అక్కడ రాజ్యాంగబద్ధ పాలన కొనసాగించే పరిస్థితి లేదనే నిర్ధారణకు వచ్చాం. ఈ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 అధికారాలు ఉపయోగించి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకున్నాం' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో మణిపూర్ శాసనసభ సుప్త చేతనావస్థలో వెళ్తున్నట్టు ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై విపక్ష కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ స్పందిస్తూ, 'రాష్ట్రంలో సామాజిక వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయిన తర్వాత కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 300మందికిపైగా ప్రాణాలు కోల్పోయాక, 60వేల మంది నిరాశ్రయులయ్యాక రాష్ట్రపతి పాలన విధించారు' అని ఆయన విమర్శించారు. కాగా, రాష్ట్ర శాసనసభ రద్దు కాలేదని, పరిస్థితులు మెరుగుపడ్డాక రాష్ట్రపతి పాలన ఎత్తేస్తారని మణిపూర్ బీజేపీ చీఫ్ ఏ శారద అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత శాసనసభ కాలపరిమితి 2027తో ముగియనున్నది. ఇక్కడ గత 21 నెలలుగా కొనసాగుతున్న అల్లర్లు, హింస కారణంగా దాదాపు 300మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సీఎం పదవికి బీరేన్‌సింగ్ రాజీనామా చేశాక, సీఎం అభ్యర్థిని ఎంపిక చేయటంలో అధికార బీజేపీ విఫలమైంది. పార్టీ ఎమ్మెల్యేలతో ఇంచార్జ్ సంబిత్ పాత్ర పలు దఫాలుగా చర్చలు జరిపినా.. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం రాలేదని తెలిసింది.

# తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు పవన్.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్.. సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.. పంచ హారతులిచ్చారు.. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభానికి మొక్కారు పవన్ కల్యాణ్.. ఇక, స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు పవన్.. ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.. స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి డిప్యూటీ కమిషనర్ ఉమా దేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..

# పార్లమెంట్ ముందుకు కొత్త ఆదాయపు పన్ను బిల్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ : లోక్ సభ ముందుకు ఆదాయపు పన్ను కొత్త బిల్లు వచ్చింది. ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే క్రమంలో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దాంతో లోక్‌సభ మార్చి 10 వరకూ వాయిదా పడింది. ఈ ఆదాయపు పన్ను కొత్త బిల్లు సెలక్ట్ కమిటీ పరిశీలన కోసం పంపనున్నారు.కొత్త బిల్లులో ట్యాక్స్ ఇయర్ అనే పదాన్ని తీసుకొచ్చారు. టాక్స్ ఇయర్ అనేది నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను ప్రయోజనాల కోసం పరిగణించే 12 నెలల వ్యవధి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ప్రకారం ట్యాక్స్ ఇయర్ గతంలోలాగే ఏప్రిల్ 1న ప్రారంభమై మరుసటి ఏడాది మార్చి 31న ముగుస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టంలో ఉపయోగించిన 'ప్రివియస్ ఇయర్', 'అసెస్‌మెంట్ ఇయర్(మదింపు సంవత్సరం)' స్థానంలో ఈ ట్యాక్స్ ఇయర్‌ను వాడనున్నారు. స్థిరమైన ట్యాక్స్ ఇయర్‌ను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా పన్ను చెల్లింపుదారులు ఆదాయాన్ని నివేదించడానికి, పన్నులు చెల్లించడానికి నిర్దిష్ట వ్యవధిని కలిగి ఉంటారు. ఇది విభిన్న ఆర్థిక సంవత్సరాలకు వేర్వేరు అసెస్‌మెంట్ ఇయర్(మదింపు సంవత్సరం-వచ్చే ఆర్థిక సంవత్సరం)లను కలిగి ఉండటం వల్ల తలెత్తే గందరగోళాన్ని తొలగిస్తుంది.పన్ను చెల్లింపుదారులు తమ బాధ్యతలను అర్థం చేసుకోవడానికి సులభమైన, స్పష్టమైన భాషను ఉపయోగించాలని కొత్త బిల్లు లక్ష్యంగా పెట్టుకుంది. ఏళ్ల తరబడి పేరుకుపోయిన కాలం చెల్లిన నిబంధనలు, వివరణలను తొలగించాలని నిర్ణయించారు.పన్ను విధానాలకు సంబంధించి స్పష్టమైన నిర్వచనాలు, క్రమబద్ధమైన విధానాలతో కొత్త పన్ను చట్టాలు వివాదాలు, లిటిగేషన్లను తగ్గిస్తాయని భావిస్తున్నారు. దీనివల్ల మరింత పన్ను వసూలుకు వీలవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పన్నుకు సంబంధించి వివాదాలు తగ్గడం వల్ల న్యాయవ్యవస్థపై భారం తగ్గుతుందని చెబుతున్నారు.

# వల్లభనేని వంశీ అరెస్టు..

ఆదేశాలతో ఏడీసీపీ రామకృష్ణ తన బృందంతో హుటాహుటిన హైదరాబాద్ చేరుకుని వంశీ కోసం గాలింపు చేపట్టారు. రాయదుర్గం మైహెూం భుజాలోని తన ఇంట్లో ఉన్నట్లు తెలుసుకుని అక్కడకెళ్లి వంశీకి బీఎన్ఎస్ 47 (1) నోటీసును అందించి ఉన్నపళంగా అరెస్టు చేశారు. ఆ తర్వాత రోడ్డు మార్గంలో మధ్యాహ్నం విజయువాడకు తీసుకొచ్చారు. కొద్దిసేపు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఉంచి, అనంతరం కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ కేసు విచారణ అధికారిగా వ్యవహరిస్తున్న సెంట్రల్ ఏసీపీ కె. దామోదరరావుతోపాటు లా అండ్ ఆర్డర్ ఏడీసీపీ జి. రామకృష్ణ రాత్రి తొమ్మిది గంటల వరకు వంశీని ఎనిమిది గంటలపాటు విచారించారు. అనంతరం.. వైద్య పరీక్షల నిమిత్తం ఆయన్ను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మరోవైపు.. వంశీ అనుచరులైన ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన ఏలినేని వెంకట శివరామకృష్ణప్రసాద్ (35), కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలుకు చెందిన నిమ్మ లక్ష్మీపతి (35)లను కూడా పటమట పోలీసులు గురువారం రాత్రి అరెస్టుచేశారు. వైద్య పరీక్షల నిమిత్తం వారినీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం.. వంశీని కోర్టులో హాజరుపరచగా అర్ధురాత్రి 2 గంటల వరకు వాదనలు కొనసాగాయి. న్యాయ వ్యవస్థ అంటే లెక్కలేనట్లుగా.. చంద్రబాబు ప్రభుత్వం వేధింపులతో బరితెగిస్తోందనడానికి వంశీ అరెస్టే ఉదాహరణ. ఎందుకంటే.. ఏకంగా న్యాయమూర్తి ఎదుట స్వచ్ఛందంగా 164 సీఆర్‌పీసీ కింద నమోదుచేసిన వాంగ్మూలాన్ని కూడా బేఖాతరు చేస్తూ అక్రమ కేసులకు టీడీపీ కూటమి సర్కారు తెగిస్తోంది. అసలు వంశీపై అక్రమ కేసుకు ప్రాతిపదికగా పోలీసులు చెబుతున్న గన్నవరం టీడీపీ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్ ముదునూరి సత్యవర్ధన్ ఫిర్యాదే అబద్ధమని కోర్టు సాక్షిగా ఇటీవల తేలిపోయింది. ఖాళీ కాగితాలపై తన సంతకం తీసుకుని ఫిర్యాదు చేశారని.. అసలు ఫిర్యాదులో ఏముందో కూడా తనకు తెలియదని సత్యవర్ధన్ సాక్షాత్తూ న్యాయమూర్తి ఎదుట స్పష్టంచేశారు. వంశీ తనను బెదిరించనేలేదని.. తనపై దౌర్జన్యం చేయలేదని స్వచ్ఛందంగా వెల్లడించి తన ఫిర్యాదును వాపసు తీసుకున్నారు. దీంతో ప్రభుత్వ పెద్దలు ఇది అవమానంగా భావించి ఎలాగైనా వంశీని అరెస్టుచేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో సుదీర్ఘ చర్చల అనంతరం సత్యువర్ధన్ కిడ్నాప్ పన్నాగం పన్నినట్లు తెలుస్తోంది. మరోవైపు.. పోలీసులు సైతం కోర్టులోని పరిణామాలన్నింటినీ బేఖాతరు చేస్తూ రెడ్‌బుక్ కుట్రనే కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పెద్దల డైరెక్షన్‌లో సత్యవర్ధన్ తమ్ముడు కిరణ్‌పై ఒత్తిడి తెచ్చి అవాస్తవ ఆరోపణలతో మరో అబద్ధపు ఫిర్యాదును ఈ నెల 12న ఇప్పించారు. మాజీ ఎమ్మెల్యే వంశీ, కొమ్మా కోట్లు, భీమవరపు రామకృష్ణ, గంటా వీర్రాజు తదితరులు తన సోదరుడిని కిడ్నాప్ చేసి కేసు వాపసు తీసుకునేలా బెదిరించి, భయపెట్టారని అందులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే పటమట పోలీసులు వంశీపై అక్రమ కేసు నమోదు చేశారు. అంటే.. తమకు అసలు న్యాయ వ్యవస్థ అంటే ఏమాత్రం లెక్కలేదన్నట్లుగా చంద్రబాబు ప్రభుత్వం బరితెగిస్తోందన్నది వంశీ అరెస్టు ద్వారా స్పష్టమవుతోంది.కాగా, వంశీ అరెస్టుపై విజయువాడ పటమట పోలీసుస్టేషన్‌లో గురువారం హైడ్రామా నడిచింది. హైదరాబాదు నుంచి వంశీని పటుమట స్టేషన్‌కు తీసుకొస్తారని పోలీసులు లీకులు ఇవ్వడంతో మీడియా అంతా అక్కడికి చేరుకుంది. చివరికి భవానీపురం స్టేషన్‌కు, అక్కడ వంశీని కారుమార్చి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో రైటర్, ఇతర సిబ్బంది కేసుకు సంబంధించిన పత్రాలను రహస్యంగా తరలించారు.

వంశీని విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చిన పోలీసులు

వల్లభనేని వంశీకి రిమాండ్..

14 రోజుల పాటు జ్యూడిషియల్ రిమాండ్ ఇస్తూ 4%ష్ట్ర-ాజవీవీ% కోర్టు ఆదేశాలు జారి చేశారు. కాగా విజయవాడ సబ్ జైల్‌కి పోలీసులు వంశీని తరలించారు. వల్లభనేని వంశీతో పాటు లక్ష్మీపతి, కృష్ణప్రసాద్‌ను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

**సత్యవర్ధన్ స్టేట్‌మెంట్ రికార్డు..**

మరోవైపు ముదునూరు సత్యవర్ధన్ గురువారం సాయుత్రం పటమట పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యక్షముయ్యాడు. ఆయన్ను పోలీసులు రహస్యంగా స్టేషన్‌లో ఉంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. వంశీ అరెస్టు నేపథ్యంలో సత్యవర్ధన్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయటం చర్చనీయాంశంగా మారింది.

# ఫ్యూచర్ సిటీలో మైక్రోసాఫ్ట్ ఏఐ ఎక్సలెన్స్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలన, ప్రజాసేవలోనూ ఏఐ సాంకేతికతను వినియోగిస్తామని చెప్పారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో 1.2 లక్షల మందికి ఏఐ సాంకేతికతలో శిక్షణ కు 3 కొత్త కార్యక్రమాలను మైక్రోసాఫ్ట్ ప్రారంభించింది. సంస్థ కార్యకలాపాల విస్తరణలో భాగంగా హైదరాబాద్ గచ్చిబౌలిలో కొత్తగా నిర్మించిన భవనాన్ని సీఎం గురువారం ప్రారంభించారు.

**భవిష్యత్తు ఏఐ సాంకేతికతదే..**

'మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ నడుమ సుదీర్ఘ భాగస్వామ్యం ఉంది. అంతర్జాతీయ ఆవిష్కరణలపై హైదరాబాద్ నుంచి మైక్రోసాఫ్ట్ ఎంతో ప్రభావాన్ని చూపింది. సంస్థ కార్యకలాపాల విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభి స్తాయి. వారి సాధికారతకు కూడా ఇది దోహదపడుతుంది. భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీదే. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'అడ్వాంటేజ్ తెలంగాణ'కార్యక్రమం ప్రారంభమైంది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు తెలంగాణలో స్టార్టప్ వాతావరణాన్ని బలోపేతం చేస్తాయి. ఏఐ టూల్స్‌తో, ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఫ్యూచర్ సిటీలో 'ఏఐ ఎక్సలెన్స్ సెంటర్'ను ఏర్పాటు చేస్తోంది. ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను ఈ సెంటర్ అభివృద్ధి చేస్తుంది. ఆవిష్కరణలపై మైక్రోసాఫ్ట్‌కు ఉన్న నిబద్ధత తెలంగాణ పురోగామి విధానాలకు తోడ్పాటును అందిస్తుంది'అని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

**అతిపెద్ద డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్లతో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. 'మెట్రో రైలు విస్తరణ, రీజనల్ రింగురోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, విద్యుత్ వాహనాల ఉత్పత్తి కేంద్రం, క్వాంటమ్ ఇంజనీరింగ్, బయో ఇన్ఫర్మేటిక్స్ తదితరాలతోపాటు మూసీ పునరుజ్జీవ పథకం ద్వారా హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. మూడు దశాబ్దాలుగా హైదరాబాద్‌తో అనుబంధం కలిగిన మైక్రోసాఫ్ట్ రూ.15 వేల కోట్లతో భారీ ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ల హబ్‌గా మారుతోంది. ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది..'అని శ్రీధర్‌బాబు తెలిపారు.

**అధునాతన ప్రమాణాలతో కొత్త క్యాంపస్**

మైక్రోసాఫ్ట్ గచ్చిబౌలిలో 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. ఈ సంస్థకు హైదరాబాద్‌లో ఇప్పటికే మూడు భవనాలు ఉన్నాయి. కొత్త క్యాంపస్‌లో 2,500 మంది ఉద్యోగులకు సరిపడా సదుపాయాలు ఉన్నాయి. భారత్‌లో మైక్రోసాఫ్ట్‌కు 20 వేల మంది ఉద్యోగులు ఉండగా, సగం మంది హైదరాబాద్ నుంచే పనిచేస్తున్నారు. కాగా నూతన భవన ప్రారంభం పురస్కరంచుకుని సంస్థ గురువారం పలు కీలక నిర్ణయాలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలో 1.2 లక్షల మందికి ఏఐ సాంకేతికతలో శిక్షణ అందించేందుకు మూడు కొత్త కార్యక్రమాలను ప్రారంభించింది.

'అడ్వాంటేజ్ తెలంగాణ'పేరిట 500 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 50 వేల మంది విద్యార్థులకు ఏఐ పాఠాలతో శిక్షణ ఇస్తుంది. 'ఏఐ ఇండస్ట్రీ ప్రో'పేరిట 20 వేల మంది ఉద్యోగులకు ఏఐ నైపుణ్యంలో తర్ఫీదు ఇస్తుంది. 'ఏఐ గవర్నర్ ఇనిషియేటివ్'పేరిట సుమారు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టవిటీ వంటి కీలక రంగాల్లో శిక్షణ ఇస్తుంది.

**ఎక్సలెన్స్ సెంటర్‌పై ఎంవోయూ**

ప్రభుత్వ భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు ఏఐ నాలెడ్జ్ హబ్‌ను ఏర్పాటు చేస్తోంది. హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్లలో పెట్టుబడులు రెట్టింపు చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో అదనంగా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. దీంతో హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌కు అతిపెద్ద డేటా హబ్ గా అవతరించనుంది. ఇలావుండగా ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి మైక్రోసాఫ్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీ, ప్రెసిడెంట్ రాజీవ్‌కుమార్, ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 19న తెలంగాణ భవన్‌కు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో పార్టీ రజతోత్సవాల నిర్వహణతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు ఈ నెల 19న బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమయ్యే ఈ భేటీకి పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో పాటు జిల్లా అధ్యక్షులు, తాజా, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ప్రభుత్వ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, మాజీ జెడ్పీ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీలకు పార్టీ తరఫున ఆహ్వానం పంపించారు. కేసీఆర్ అధ్యక్షత న జరిగే పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ నిర్మాణానికి సంబంధించి దిశానిర్దేశం చేస్తారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

**బహిరంగ సభ వేదిక ఖరారు చేసే అవకాశం**

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ అనుసరించాల్సిన కార్యాచ రణపైనా ఈ భేటీలో సమగ్రంగా చర్చిస్తారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఒత్తిడి పెంచడంతో పాటు ప్రజల హక్కులను కాపాడే దిశగా పార్టీ పరంగా నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తారు. ఈ నెలాఖరులో బీఆర్ఎస్ సత్తా చాటేలా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో సభా వేదికను కూడా 19న జరిగే భేటీలో ఖరారు చేసే అవకాశముంది. ఆహ్వానితులు కచ్చితంగా హాజరు కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

**ఆరు నెలల తర్వాత..**

సుమారు ఆరు నెలల తర్వాత తెలంగాణ భవన్‌కు వస్తున్న పార్టీ అధినేత కేసీఆర్ పలు కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశముందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత ఏడాది జూలై 23న తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్ నేతలతో భేటీలో ప్రభుత్వ పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

# యుద్ధం ముగింపుపై పుతిన్‌తో మాట్లాడా

## తక్షణమే చర్చలు ప్రారంభిస్తాం

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

(మొదటి పేజీ తరువాయి)



వాషింగ్టన్: దాదాపు మూడేండ్ల నుంచి సాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడబోతున్నదా? అంటే, 'ఔను' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఈ విషయమై రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఫోన్‌లో సంభాషించినట్టు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. ఎలాంటి ఆలస్యం లేకుండా తమ బృందాలు వెంటనే చర్చలు ప్రారంభించేందుకు ఇద్దరమూ అంగీకరించామని ట్రంప్ వెల్లడించారు. తమ మధ్య సంభాషణను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి తెలపడం ద్వారా చర్చల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. చర్చలకు నేతృత్వం వహించే బాధ్యతను ఆయన పలువురు ఉన్నతాధికారులకు అప్పగించారు. కాగా, దాదాపు గంటన్నర పాటు ట్రంప్, పుతిన్ ఫోన్ మాట్లాడుకున్నారని, ట్రంప్‌ను మాస్కోలో పర్యటించాల్సిందిగా పుతిన్ ఆహ్వానించారని రష్యా వర్గాలు తెలిపాయి.

**రష్యాతో భూభాగ మార్పిడికి సిద్ధం: జెలెన్‌స్కీ**

రష్యాతో భూభాగ మార్పిడికి తాము సిద్ధమని అంతకుముందు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యా ఆక్రమించుకున్న ఉక్రెయిన్ ప్రాంతంలోని భూభాగానికి బదులుగా తాము ఆక్రమించుకున్న రష్యా ప్రాంతానికి చెందిన కుర్స్క్‌ని అప్పగించేందుకు సిద్ధమని ఆయన ప్రతిపాదించారు. అయితే చర్చలకు ఇరు దేశాలను తీసుకువచ్చే కీలక పాత్రను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోషించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు షరతు విధించారు.

# నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి మరియు ట్రాఫిక్ క్రమబద్దీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా :ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




**అస్త్రం న్యూస్, కనిగిరి :**జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణ గ్రానైట్ ఫ్యాక్టరీల ప్రెసిడెంట్ ముచుమారి చెంచిరెడ్డి రెడ్డి, మరియు ఫ్యాక్టరీ సభ్యుల జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక %ఐజీ× ాఅతీ3ం% డ్రోన్ కెమెరాను అందచేసినారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ గ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్ కెమెరాను కనిగిరి సీఐ కి జిల్లా ఎస్పీ అందచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రోన్స్ వినియోగంపై పోలీస్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ , కనిగిరి సిఐ ఖాజావలీ , హెచ్ఎం పాడు ఎస్సై మాధవరావు, పీసీపల్లి ఎస్సై కోటయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కొండలరావు కుటుంబాన్ని పరామర్శించిన దద్దాల

**దద్దాలతోపాటు ఆర్థిక సహాయం చేసిన స్థానిక వైసీపీ నాయకులు**



**(కనిగిరి పిబ్రవరి 13 అస్త్రంన్యూస్ ):** పిసిపల్లి మండలం మురిగుమ్మి పంచాయతీ వైసీపీ 4 వార్డు మెంబెర్ మాలపాటి లక్ష్మీ కుమారి భర్త మాలపాటి కొండలరావు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు.ఈసందర్భంగా ఆ కుటుంబానికి అండగా దద్దాల నారాయణ యాదవ్ తోపాటు వైసీపీ స్థానిక నేతలు ఆయన భార్య లక్ష్మీకుమారి దద్దాల నారాయణ యాదవ్ 20వేలరుపాయలు సర్పంచ్ నల్లగంగుల సుబ్బ రత్తమ్మ 30000 వేలరూపాయలు, సీనియర్ నాయకులు చీమల పెద్ద బ్రహ్మారెడ్డి 10 వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్దిరెడ్డి ఓకే రెడ్డి,మండల కన్వీనర్ గోపవరపు బోగ్రా రెడ్డి,సర్పంచ్ నల్లగంగుల సుబ్బ రత్తమ్మ,చీమల పెద్ద బ్రహ్మారెడ్డి,ఐటి విభాగం అధ్యక్షులు లింగాలదిన్నె నరసింహారెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమల్ల రాజశేఖర్ రెడ్డి,సోషల్ మీడియా కో-కన్వీనర్ నల్లగంగుల శ్రీను,వళ్లెం మాల్యాద్రి,లెక్కల వెంగల్ రెడ్డి,లెక్కల పేరారెడ్డి, శబరికంతారెడ్డి,ఎర్రంరెడ్డి మోహన్ రెడ్డి,వళ్లెం రమణారెడ్డి,సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్ డి వో లక్ష్మి ప్రసన్న.

**కొండపి అస్త్రం న్యూస్ :** ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి, కె లక్ష్మీ ప్రసన్న, కొండపి తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం సందర్శించి, అందరు వీఆర్వోలు, విలేజి సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలకు సంబంధించిన పరిష్కారాన్ని ఆడిట్ చేయడం జరిగింది. అదేవిధంగా మండలంలోని సి ఏ బి కండ్రిక గ్రామంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని, రైతులకు ఇస్తున్నటువంటి నోటీసులు, ఇతర రీసర్వే సంబంధిత రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మ్యుటేషన్లు సంబంధిత ఫైళ్ళు ఆడిట్ చేసి, అందరు వీఆర్వోలకి విఎస్ లకి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపి తహసీల్దార్ పి.మురళీ, మండల సర్వేయర్ రాజు, ఆఫీస్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.




# పంచాయతీ కార్మికులకు హెల్త్ అలవెన్స్ బకాయిలు ఇవ్వాలి

**మూడవ రోజుకు చేరుకున్న రిలేనిరాహార దీక్షలు**



**(పొదిలి పిబ్రవరి 13 అస్త్రంన్యూస్ ):**పొదిలి నగరపంచాయితీ కార్మికులకు హెల్త్ అలవెన్స్ బకాయిలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కోరుతూ ఎపి మున్సిపల్ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ (సిఐటియు )ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహారదీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి.ఈ సంధర్భంగా సిఐటియు పొదిలి మండలకార్యదర్శి బి. కోటేశ్వరావు మాట్లాడుతూ పొదిలి నగర పంచాయితీ కార్మికులకు 6 నెలల హెల్త్ అలవెన్స్ బకాయిలు సంవత్సరకాలంగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె జరిగి సంవత్సరం పూర్తయినా సమ్మె ఒప్పందాలు నేటికి పూర్తిగా అమలుచేయలేదన్నారు. పండగ అలవెన్స్ వెయ్యి రూపాయలు కూడ చెల్లింలేని స్థితిలో ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటన్నారు.రిటైర్మెంట్ బెన్ఫిట్స్, వయోపరిమితి పెంపు, మట్టి ఖర్చుల పెంపు జీ. వో.లు ఇవ్వకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారన్నారు. ఆప్కాస్ ను రద్దుచేసి ఏజన్సీలకు ఇవ్వడాన్ని వెంటనే విరమించుకొవాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేసిన తర్వాతనే ఆప్కాస్ ను రద్దుచేయాలన్నారు. ప్రమాదాలలో చనిపోయిన కార్మికులకు ఎక్స్ గ్రేషియా వెంటనే ఇచ్చి వారి కుటుంబసభ్యులను పనిలోకి తీసుకోవాలన్నారు. పైసమస్యల పరిష్కారానికి గత మూడు రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె చేయాల్సివస్తుందని అన్నారు. ఈ రిలే నిరాహారదీక్షలలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి. సుబ్బయ్య, కెవి నరసింహం, నాగేశ్వరావు,శ్రీకాంత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తలను ఆదుకుంట

**వైసీపీ నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ**

**రసూల్ పరామర్శించి 20వేలు ఆర్థిక సహాయం చేసిన వైసీపీ ఇంచార్జి దద్దాల**





**కనిగిరి : అస్త్రం న్యూస్:** పామూరు పట్టణానికి చెందిన వైసీపీ కార్యకర్త షైక్ రసూల్ కిడ్నీ మరియు లివర్ సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిగురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యఖర్చుల నిమిత్తం 20 వేల రూపాయలు ఆర్థికసహాయం చేశారు.రసూల్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి వైసీపీ కార్యకర్తకు అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, వైస్ సర్పంచ్ యాదల సాయి కిరణ్, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, మాజీ ఏ ఎంసి వైస్ చైర్మన్ షైక్ చాంద్ బాషా,మైనారిటీ సెల్ అధ్యక్షులు షైక్ గయాజ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాసులు,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీను, షైక్ కాలేషా, ఆవుల భాస్కర్ రెడ్డి,మడతల వెంకటేశ్వర రెడ్డి,మద్దెల హరీష్, ఎలిక అచ్చయ్య,షైక్ రసూల్,మద్దెల నవీన్,చింతలపూడి మల్లికార్జున రెడ్డి, సిటీజన్ నాయబ్ రసూల్,మితికాల వెంకట్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, ఈర్ల శ్రీను పాల్గొన్నారు.

# సంక్షోభం లో వ్యవసాయరంగం: సిపిఎం



**కొండపి అస్త్రం న్యూస్ :** పేదలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచుపెట్టే బడ్జెట్ను నిరసిస్తూ ఫిబ్రవరి 14 నుండి 20వ తేదీ వరకు జరిగే ఉద్యమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు కొండపి మండలం పెరిదేపి ఎంఎస్ విజ్ఞాన కేంద్రంలో గురువారం సిపిఎం మండల కమిటీ సమావేశంజరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 50 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో 70 శాతానికి పైగా ఉన్న గ్రామీణ ప్రాంతాన్ని, వ్యవసాయ రంగాన్ని కేంద్రం విస్మరించిందని, గత బడ్జెట్లో 2.60 లక్షల కోట్లు కేటాయించి 1.90 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, 70 కోట్లు ప్రకటించి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. కనీసం ఐదు లక్షల కోట్లు కేటాయిస్తే కానీ సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగం బయట పడదని, కనీస మద్దతు ధరల చట్టం ఏర్పాటుకు అవకాశం వుంటుందన్నారు.మేధావులు కోరుతుంటే కేవలం ఒక లక్ష 27,000 కోట్లు కేటాయించారని అన్నారు. ఎరువులపై సబ్సిడీని 3500 కోట్లు కోతకోసారని అన్నారు. అంతు పట్టని వ్యాధులతో ప్రజలు తీవ్రమైన అనారోగ్యాలకు గురవుతుంటే ఆరోగ్య రంగానికి ఐదు లక్షల కోట్లు కేటాయించాలని నిపుణులు కోరుతుంటే కేవలం 98 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. గ్యాస్ సబ్సిడీ 2600 కోట్లు తగ్గించారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు కేటాయించే నిధులు 3 వేల కోట్లు కోతకోసారని అన్నారు. ఉపాధి హామీ చట్టానికి గత రెండేళ్లుగా 86 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారని, గత ఏడాది బకాయిలు పోతే కేవలం 60 వేల కోట్లు మాత్రమే ఈ సంవత్సరం కేటాయింపులుగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ పేదల జీవన ప్రమాణాలు మెరుగుదలకు ఎంతో కొంత ఉపయోగపడుతున్న ఈ పథకం పట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఒకవైపు పేదల మీద, గ్రామీణ ప్రజల మీద భారాలు మోపుతూ, మరొకవైపు కార్పోరేట్ పనులు తగ్గించారని, సంపద మీద పన్నులు విస్మరించారని అన్నారు. వీటిని పెంచితే దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం నుండి బయటపడుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు, ప్రజా అనుకూల బడ్జెట్ కోసం జరిగే ఆందోళనలో ప్రజలు విరివిగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కేజీ మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 24న బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నదని అందులో ఎన్నికలకు ముందుగా ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలకు నిధులు కేటాయించాలని కోరారు. వెనకబడి ఉన్న ప్రకాశం జిల్లా అభివృద్ధికి, ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మల్లెల కొండయ్య, మండల నాయకులు అంగలకుర్తి బ్రహ్మయ్య, మల్లెల చిన్న పేతురు, గడ్డం వందనం, వి. రూబెన్, ఎం. పెద్ద పేతురు తదితరులు పాల్గొన్నారు.




## సిఐ భీమానాయక్ ను అభినందించిన ఎస్పీ

**(కనిగిరి పిబ్రవరి 13 అస్త్రంన్యూస్ ):** ప్రకాశంజిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో గురువారం చీమకుర్తి ఫైరింగ్ రేంజ్ లో పోలీసులచేతవార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వ హిం హించారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, దర్శి ఎస్సై మురళి, పామూరు సీఐ భీమా నాయక్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ లిస్ట్ పబ్లికేషన్



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 13):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో తేదీ: 13.02.2025 రోజున స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో యం.పి,టి.సి / జడ్పీ.టి.సి వారిగా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ లిస్టు పబ్లికేషన్ అసిస్టెంట్ జిల్లా ఎలక్షన్ అతారిటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి బీమా జయశీల మం. ప్ర. ప. బోయినిపల్లి ఆధ్వర్యంలో నిర్వహించనైనది.

## మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గా పల్లె సుధాకర్



**మఠంపల్లి, ఫిబ్రవరి 13 అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల ఉపాధ్యక్షుడు గా పల్లె సుధాకర్ (వెలుగు నిఘా ) ను నియమిస్తున్నట్లు అధ్యక్షులు దేవపంగు బాబు, ప్రధాన కార్యదర్శి గోలి లచ్చి రెడ్డి, కోశాధికారి నంద్యాల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. గతంలో ఉపాధ్యక్షుడు గా ఉన్న ఆవుల సైదులు ను తొలగిస్తూ ఈనిర్ణయం తీసుకున్నట్లు, ప్రెస్ క్లబ్ కు అతనికి ఎలాంటి సంభంధం లేదని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు గమనించాలని వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ ప్రభంజనం సృష్టించాలి...

### మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు శానంపూడి సైదిరెడ్డి



**సూర్యాపేటజిల్లాబ్యూరో, ఫిబ్రవరి 13,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్, కోదాడ నియోజకవర్గాలలో ఉమ్మడి ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం హుజుర్ నగర్ లో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే , బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలు ఏది జరిగినా బీజేపీ పార్టీ ప్రభజనం సృష్టిస్తున్నదని , ఇందుకు నిదర్శనం డిల్లి గెలుపని అన్నారు. కార్యకర్తలు కృత నిశ్చయంతో పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషిచేయాలని కోరారు. ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ పార్టీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, అసెంబ్లీ ప్రభారీ ఆర్ . రుక్మారావు , బీజేపీ నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి, వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి చేయించడం చట్టరీత్యా నేరం: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



అస్త్రం న్యూస్, కనిగిరి వెట్టిచాకిరి చేయించడం చట్టరిత్య నేరమని విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వం శాఖలు,ఐ జె ఎమ్,సార్డ్ సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెట్టిచాకిరీ నిర్మూలన దినం సందర్భంగా గురువారం కనిగిరి పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెట్టి చాకిరి నిర్ములన చట్టం పై ప్రజలలో అవగాహన కొరకు ప్రచారం వాహనం ద్వారా వీడియో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు కార్మికుల్ని బలవంతంగా పనిచేయించుకోవటం నేరమని అన్నారు. వెట్టిచాకిరీ చేయించుకుంటూ తక్కువ వేతనాలు ఇవ్వటం కూడా నేరంగా పరిగణించవలసి వస్తుందన్నారు. పెద్దవారితోపాటు పిల్లలను కూడా వెట్టిచాకిరీ చేయించటం సరికాదన్నారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి అపరాధ రుసుముతో పాటు మూడేళ్లపాటు శిక్షలు ఉన్నాయని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బారాయుడు తెలియజేశారు..వెట్టిచాకిరీ నిరోధించటానికి జిల్లా రెస్క్యూ టీమ్ అప్రమత్తంగా ఉండి, వెట్టిచాకిరీని నిర్మూలనకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. రెస్క్యూ చేయబడిన కార్మికులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం గురించి అక్కడ వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దానియేల్ జోసఫ్, సీడీపీఓ సరోజిని, ఎమ్ ఈ ఓ లు నారాయణ రెడ్డి, రామిరెడ్డి, మేనేజర్ ప్రసాద్, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, నవ కుమార్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సుమతి,మెప్మా సిబ్బంది, ట్రాఫిక్ ఎస్ ఐ ప్రసాద్ రెడ్డి, పోలీసు అధికారులు,సచివాలయం సిబ్బంది, మాస్టర్ రాజేష్ ఖన్నా,కార్మిక శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, మండల న్యాయ సేవాధికార సిబ్బంది,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జెఈఈ మెయిన్స్ పేపర్.1 లో సత్తా చాటిన చొప్పదండి శ్రీ చైతన్య విద్యార్థి

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 13:** ఇటీవల ప్రకటించిన జీ ఈ ఈ మెయిన్స్ పేపర్.1 ఫలితాలలో చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కి చెందిన కట్ల హర్షిత కు కళాశాల మేనేజ్మెంట్ సన్మానం చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ, డైరెక్టర్ పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్ , అధ్యాపక బృందం స్వప్న, జగన్, రాజేశం, మౌనిక, కృపాకర్, రేఖ, అనూష, సతీష్ పాల్గొన్నారు.

## బి జె పి నూతన మండల అధ్యక్షులు గా పుల్లయ్య ఎన్నిక

**మఠంపల్లి, ఫిబ్రవరి 13,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో బి జె పి సీనియర్ నాయకులు ఉప్పతల పుల్లయ్య,మఠంపల్లి మండల మాజీ అధ్యక్షులు దుండిగల ఎల్లయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మండల కమిటీలో మఠంపల్లి సీనియర్ నాయకులు ఉప్పతల పుల్లయ్య ని మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చి పలువురు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరడం జరిగిందని వారిని మండల సీనియర్ నాయకులు ఉప్పతల పుల్లయ్య,దుండిగుల ఎల్లయ్య,దళిత మోర్చా మండల అధ్యక్షులు ఆరాల సైదులు శాలువలు కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రసూల్,మండల సీనియర్ నాయకులు హసేన్ ,వనంపల్లి మండల ఉపాధ్యక్షులు సంపతి ఆదినారాయణ,మండల నాయకులు శ్రీను,లక్ష్మీనారాయణ,మండల సీనియర్ నాయకులు గుండెప%శీ% గు కొండలు, గుండెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వీణాధరి పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవం



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 13:** మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో సంఘసంస్కర్త, కవయిత్రి మరియు స్వాతంత్ర సమర యోధురాలు అయిన సరోజినీ నాయుడు యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవం మరియు ఇంగ్లీష్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్, సరోజినీ నాయుడు యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ సరోజినీ నాయుడు మహిళా సాధికారత కోసం కృషి చేశారని అన్నారు. అంతేకాకుండా సరోజినీ నాయుడు మంచి రాజకీయవేత్త, స్వాతంత్ర సమర యోధురాలు, కవి, వక్త మరియు మంచి పరిపాలన దక్షత గల స్త్రీ అని అన్నారు. కావున విద్యార్థులు సరోజినీ నాయుడును ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. తదనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితోపాటు ఉపాధ్యాయులు, ఆంజనేయులు, రాజమౌళి, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, వనజ, సత్యనారాయణ రెడ్డి, సరిత, దివ్య, శ్రీనివాస్, దీపిక, సాహితీ, సౌమ్య, తేజ, సువర్ణ, లాస్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహావీరచక్ర సంతోష్ బాబు ప్రాణత్యాగం యువతకు స్ఫూర్తి కావాలి

**సూర్యాపేటజిల్లాబ్యూరో, ఫిబ్రవరి 13,అస్త్రం న్యూస్ :** మహావీర చక్ర సంతోష్ బాబు ప్రాణ త్యాగం యువతకు స్ఫూర్తి కావాలని ఆయన సతీమణి బిక్కు మల్ల సంతోషి తెలిపారు. గురువారం మహావీరచక్ర కల్నల్ సంతోష్ బాబు 42వ జయంతి సందర్భంగా వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్లడ్ క్యాంపును ప్రారంభించారు. పేదలకు అన్నప్రసాదం నిర్వహించి మాట్లాడారు. కల్నల్ సంతోష్ బాబు స్ఫూర్తిని, ఆయన ఆశయాలను నెరవేర్చటానికి ముందుంటామని వాసవి క్లబ్స్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఆయన ఆశయాలను మీరందరూ ఎప్పుడు ఇలాగే గుర్తుంచుకొని ముందుకు తీసుకు వెళుతూ, మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సూర్యాపేట జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు తోట శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కల్నల్ సంతోష్ బాబు వీరమరణం పొంది ఐదు సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా రక్తదాన శిబిరంలో యువత ఎక్కువగా పాల్గొనడం అభినందనీయమన్నారు. వారి ఆశయ



సాధనలో యువత ఆలోచన స్ఫూర్తిని పెంపొందించుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ రీజియన్ సెక్రెటరీ యామా సంతోష్ యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ,వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సింగిరి కొండ రవీందర్, పబ్బతి వేణుమాధవ్,బిక్కుమల్ల కృష్ణ, పబ్బతి ప్రవీణ్ కుమార్, గుమ్మడ వెల్లి శ్యాంసుందర్, మిర్యాల సుధాకర్, మైలవరపు సతీష్, చల్లా లక్ష్మయ్య, తల్లాడ శ్రీనివాస్, గుండా శ్రీధర్, పీవీ లక్ష్మీనారాయణ, శ్రీరంగం రాము, రతన్ తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ పాలిటెక్నిక్ అంతర కళాశాలల క్రీడా సాంస్కృతిక కార్యక్రమం ముగింపు



**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** విజయనగరం జిల్లా గరివిడి మండల స్థానిక పశు వైద్యకళాశాలలో గత 4 రోజులు గా జరుగుతున్న 12వ రాష్ట్ర స్థాయి వెటర్నరీ పాలిటెక్నిక్ అంతర కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీల ముగింపు కార్యక్రమం గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. వై. వి. రమణ, గౌరవ అతిథిగా చీపురుపల్లి డివిజన్ డీఎస్పీ, యస్. రాఘవులు పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. మక్కెన శ్రీను ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రవి కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వ్యవహరించారు. బాలుర విభాగం ఆటల పోటీలలో మడకశిర పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. బాలికల విభాగంలో మడకశిర పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, గౌరవ అతిథులు చేతుల మీదుగా వివిధ క్రీడలలో విజయం సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థులకు అవార్డులను అందజేశారు. డా. వై.వి. రమణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొని విజయవంతంగా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి బహుమతులు గెలుచుకోవటం అభినందనీయమన్నారు. డిఎస్పీ యస్. రాఘవులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉండటానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని అన్నారు. డీన్ డా మక్కెన శ్రీను మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర పశువ్యైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి వారు గరివిడి పశువైద్య కళాశాల ప్రాంగణంలో ఈ సంవత్సరం పాలిటెక్నిక్ అంతర కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని, రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ క్రీడా సాంస్కృతిక పోటీలలో పాల్గొన్న 10 పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధ్యాపకులతో కమిటీలు వేసి ప్రణాళికాబద్ధంగా తగు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ జానపద గీతాలు, నృత్యాల పోటీలలో పలమనేరు కళాశాల పి. ప్రణీత గీతాలాపనలో మొదటి బహుమతి కైవసం చేసుకోగా గరివిడి పాలిటెక్నిక్ కళాశాల నుంచి డి. భవ్య శ్రీ నృత్యానికి మొదటి బహుమతి కైవసం చేసుకుంది. బాలురు, బాలికల విభాగంలో సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాల్లో గరివిడి పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల ప్రథమ స్థానంలో నిలిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకుంది.




## మాట వినవే మాలక్ష్మి ఫుల్ సాంగ్ రిలీజ్ చేసిన వలిరెడ్డి..

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** జిల్లా చీపురుపల్లి మండల జడ్పీటిసి ప్రతినిధి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు తన నివాసంలో ఆర్ఆర్ క్రియేషన్స్ బ్యానర్లో పల్సర్ బైక్ రమణ లిరిక్స్ రాసి, ఆలపించిన మాట వినవే మాలక్ష్మి ఫుల్ సాంగ్ ను గురువారం ఉదయం 8:30 గంటలకు ల్యాప్టాప్ ద్వారా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ శ్రీను అన్నయ్యతో సాంగ్ రిలీజ్ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. చాలా కష్టపడి ఇష్టంగా చేసిన సాంగ్ ఇది, మా కష్టం వృధా కాకుండా అందరు సపోర్ట్ చేసి ఆశీర్వదిస్తారని కోరారు. శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ పల్సర్ బైక్ రమణ అందరికీ సుపరిచితులే, గ్రామీణ ప్రాంతంలో పుట్టి చీపురుపల్లి ప్రాంతంలో మంచి సాంగ్ రైటరుగా, జానపద గాయకుడిగా ఈరోజు సినీ ఫీల్డ్ లోకి వచ్చి మంచి మంచి పాటలు రాస్తున్నారని కొనియాడారు. ఇంత వరకు మాస్ సాంగ్స్ పాడిన పల్సర్ బైక్ రమణ ఇప్పుడు మాట వినవే మా లక్ష్మి అనే పాటతో తనలో ఉన్న కొత్త దనాన్ని పరిచయం చేశారని అన్నారు. రమణ మాస్ సాంగ్స్ కే పరిమితం అనుకున్న వారు ఈ పాటతో ఏ పాట అయిన అవలీలగా పాడగలరని నిరూపించారని తెలిపారు. సినిమా రంగంకు మన ప్రాంతం నుండి రమణ వెళ్లారని, రోజురోజుకి దినాభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి వెళ్ళాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, పొడిమిటీవలస గణేష్, డబ్బాద ఆనంద్, ఆగత గణపతి, కుర్మా కిరణ్, వెంకీ, చక్రి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## అశోక్ మల్టీస్పెషల్టి ఆసుపత్రి ప్రారంభం



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామంలో నూతనంగా కొత్నేస్, అశోక మల్టీస్ స్పెషలిస్ట్ ప్రైవేట్ హాస్పటలను టిడిపి సీనియర్ నాయకులు ఆంధ్ర షుగర్ జేఎండి పెండ్యాల అచ్చు బాబు,కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీ పాపం పండింది: ఎమ్మెల్యే యార్లగడ్డ

### వంశీ అక్రమాలపై సర్వత్రా చర్చ

అమరావతి: గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైకాపా నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని తెదేపా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ నేపథ్యంలో తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడారు.'నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకుంటారా.. ఏనాడైనా పాపం పండుతుంది. గ్రీవెన్స్‌లో వచ్చే సమస్యల్లో అధిక శాతం భూకబ్జాలే. సభ్య సమాజం తలదించుకునేలా వల్లభనేని వంశీ మాట్లాడారని గుర్తు చేశారు. జగన్‌కు అలాంటివారే నచ్చుతారు. వంశీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా ఎందుకు వారించలేదు? ఇకనైనా జగన్ తన వైఖరి మార్చుకోవాలన్నారు. వైకాపా నేతలు గన్నవరంలో భూములు కబ్జా చేశారు. ఎవరైనా చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని వెంకట్రావు అన్నారు. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పాపం పండింది అని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరిపై ముందుగా నోరు పారేసుకుంది వంశీ అని టీడీపీ కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అక్రమ కేసులు, దాడులు, కబ్జాలు, సెటిల్‌మెంట్లతో ప్రజలకు వంశీ అనుచరులు నరకం చూపించారని పోలీసులు చెబుతున్నారు. గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి వాహనాలు దగ్ధం, టీడీపీ కార్యకర్తలపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా వంశీ ఉన్నారు. నాటి అధికారంతో బాధితులైన టీడీపీ కార్యకర్తలు, నేతలపైనే హత్యాయత్నం, అట్రాసిటీ కేసులు పెట్టి వంశీ అరెస్టు చేయించారని చెబుతున్నారు. పార్టీ కార్యాలయం దగ్ధం కేసులో వంశీ ముందస్తు బెయిల్ పొందాడని అంటున్నారు. దాడికి పాల్పడిన వారిలో ఇప్పటికే కొందరు అరెస్టు, రిమాండ్‌లో ఉన్నారని టీడీపీ నేతలు గుర్తుచేస్తున్నారు. తనపై కేసు పెట్టిన వారిని భయపెట్టి కేసే లేకుండా చేయాలని కొద్దిరోజులుగా వంశీ కుట్ర పన్నాడని టీడీపీ నేతలు చెబుతున్నారు. పార్టీ కార్యాలయం దగ్ధం కేసులో ఫిర్యాదు దారు సత్యవర్ధన్‌ను కిడ్నాప్, దాడి చేసి కేసు వెనక్కు తీసుకునేలా పన్నాగం పన్నాడని టీడీపీ నేతలు తెలిపారు. తనపై కేసే లేకుండా చేయాలనే కుట్రతో....కొత్త కేసులో మాజీ ఎమ్మెల్యే వంశీ ఇరుకున్నాడని చెప్పారు. పోలీసుల అభయంతో వాస్తవాలను ఫిర్యాదు దారుడు సత్యవర్ధన్ బయటపెట్టాడని... సాక్ష్యాలు, ఆధారాలు పక్కాగా సేకరించి వంశీని దర్యాప్తు అధికారులు అరెస్టు చేశారని టీడీపీ నేతలు తెలిపారు.



## నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి: మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** కొవ్వూరు మున్సిపాలిటీ పరిధిలోని లేఔట్లు, టిడ్కో ఇళ్లు అభివృద్ధి మౌలిక సదుపాయాలు పారిశుధ్యం తాగునీరు సరఫరా కు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని , గురువారం వెలగపూడి సెక్రటేరియట్ లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మంత్రి పొంగూరు నారాయణ ను కొవ్వూరు నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొవ్వూరు మున్సిపాలిటీ కీ 15వ ఆర్థిక సంఘం నిధుల ఆగిపోయాయన్నారు. మున్సిపాలిటీ పరిపారిశుధ్య సిబ్బంది కొరత వుందని దీనికి సరిపడా నిధులు లేకపోవడంతో అభివృద్ధి పనులు ఆగిపోయాయన్నారు. రాబోయే గోదావరి పుష్కరాలు దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరానన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ అమృత పథకం క్రింద నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమము లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, మద్దిపట్ల సురేష్ పాల్గొన్నారు.

## అంగనవాడి కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** కొవ్వూరు మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ పరిధిలో కొవ్వూరు అర్బన్ ఫస్ట్ అండ్ సెకండ్ సెక్టార్ కు సంబంధించి బాలికల ఉన్నత పాఠశాలలో అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భీ, పడాయి భీ పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమంనిర్వహించబడుతుందని సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ఉదయభాను తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ డి మమ్మీ మాట్లాడుతూ పిల్లలతో సంపూర్ణ నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం పిల్లల్లో సమగ్ర అభివృద్ధి కొరకు ఈ ప్రీస్కూల్ కార్యక్రమం ద్వారా ఒక నాణ్యమైన పునాది వేసి పోషకాహార లోపం లేకుండా చేయడమన్నారు. దీనిలో భాగంగా నవచేతన అనే కార్యక్రమం ద్వారా పసిపిల్లల నుండి మూడేళ్ల వారికి, ఆధార్ శీలా కార్యక్రమం ద్వారామూడు నుండి ఆరు సంవత్సరాల వారికి, రోజుల కనీసం రెండు గంటలు నాణ్యమైన ప్రీ స్కూల్ బోధన అందించాలని ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ మమ్మీ, కృష్ణ, సూపర్వైజర్స్ అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.



## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన స్పీకర్

**రోలుగుంట అస్త్రం ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఆరు మాసల్లో ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అయ్యన్న చేతులు మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నర్సీపట్నం 24వ వార్డుకి చెందిన పెట్ల రాజు రూ.50వేలు మాధవనగరం గ్రామానికి చెందిన ఘంటా సాయి రూ.1,10,110 చెక్కును అందజేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఆపదలో ఉన్న పెద కుటుంబాలకు ఎంతగానో ఉపకరిస్తుందని పేర్కొన్నారు.గడచిన ఆరు మసాలా కాలంలో నియోజకవర్గంలో 18 మందికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించమని తెలిపారు.ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని స్పీకర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం 24వ వార్డ్ కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు,తాతిలు మాస్టారు, నాతవరం పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి రమణ,గంటా శ్రీను పాల్గొన్నారు.



ప్రజల అస్త్రం
విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం
14-2-2025




# పాఠశాలకు తాళం

## ప్రశ్నార్థకం విద్యార్థుల భవితవ్యం

**అనంతగిరి అస్త్రం ప్రతినిధి:** విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు దోహదపడే పాఠశాలకు ఉపాధ్యాయులు తాళం వేస్తుండడంతో విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు విద్యాభివృద్ధికి కేటాయిస్తుంది. నెలనెలా వేతనాలు తీసుకునే ఉపాధ్యాయులు సైతం బాధ్యతగా విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు కృషి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గిరిజన విద్యార్థుల భవితవ్యం అంధకారంగా మారే అవకాశాలు లేకపోలేదు. అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంతగిరి మండలం పినకోట గ్రామ పంచాయతీలోని గుమ్మంతి లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా పంచాయతీ వార్డు మెంబర్ కోర్ర జమ్మలు పాఠశాలను గురువారం సందర్శించారు. ఆ సమయంలో పాఠశాల తాళం వేసి ఉండటాన్ని చూసి మండిపడ్డారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దులకు ప్రభుత్వం కృషి చేస్తుంటే ఉపాధ్యాయుల నిర్లక్ష్యం పుణ్యమా అని తమ పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అధికారులు తక్షణమే స్పందించి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వార్డు మెంబర్ గ్రామస్తులు తెలిపారు.

# బుంగపుట్టు డిఆర్ డిపో లో సక్రమణంగా బియ్యం పంపిణీ చేయాలి



**మంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి :** బుంగాపుట్ డి ఆర్ డిపోలో రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను మాట్లాడుతూ గత ఏడు నెలలుగా ప్రతి నెల రెండు, మూడు గ్రామాల రేషన్ లబ్ధిదారులకు బియ్యం,నిత్యవసర సరుకులు అందడం లేదని,ఇదే విషయం పై గత నెలలో కూడా అందలేదని పత్రికల్లో వార్తలు వస్తె స్పందించిన అధికారులు ఫిబ్రవరి నెల విడుదల చేయవలసిన బియ్యం,అడ్మాన్స్ గా గత నెల పంపిణీ చేయడంతో ఈ నెల అదే పరిస్థితి నెలకొందన్నారు,ఫిబ్రవరి నెలలో 290 బస్తాలు స్టాక్ రావాలి,గానీ డిపోలో 80 బస్తాలు మాత్రమే స్టాక్ ఉందని,210 బస్తాలు ఎక్కడ ఉందో అధికారులు న్యాయ విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఇందులో వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ,ఎస్.గాసిరామ్ దొర,ఎం.నర్సింగ్ పడాల్,సర్పంచ్ కొర్రా త్రినాధ్ పాల్గొన్నారు,

# అనంతగిరి మండల బిజెపి కార్యవర్గ ఎన్నిక

## ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి

### బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ శెట్టి రాజు.



**అనంతగిరి, అస్త్రం ప్రతినిధి:** అనంతగిరి మండలంలోని భారతీయ జనతా పార్టీ బలోపేతం కృషికై మరింత పటిష్టమైన కార్యాచరణకై రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశానుసారం అరుకు నియోజకవర్గ కో కన్వీనర్ శెట్టి రాజు, మండల ఇన్చార్జి వంతల దేవదాసు, మండల అధ్యక్షుడు అడ్డాల సోమరాజు అధ్యక్షతన గురువారం మండల ప్రధాన కార్యదర్శుల కార్యవర్గం ఎన్నుకోబడ్డారు. ఈ సందర్బంగా నియోజకవర్గం కో-కన్వీనర్ శెట్టి రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికై మరింత సమర్థవంతంగా ఉండేందుకు మండల ప్రధాన కార్యదర్శులుగా సమరెడ్డి రామస్వామి, సిరగం రామకృష్ణ లను ఎన్నుకున్నామని తెలిపారు. పార్టీ బలోపేతానికి పటిష్టమైన ప్రణాళిక అమలుతో ముందుకెళ్లటానికి తమ వంతు బాధ్యత పూర్తిగా నిర్వహిస్తామని మండల ప్రధాన కార్యదర్శులు తెలిపారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడండి

## జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్రకు పల్లావూరు గ్రామస్థులు వినతి



నర్సీపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: గొలుగొండ మండలం సీహెచ్.నాగాపురం పంచాయతీ శివారు పల్లావూరు గ్రామంలో అక్రమంగా భూమిని కబ్జా చేశారని, ఆ భూమిలో గోడ కడుతున్నారని, తక్షణమే ఆ భూమిని కబ్జా నుండి కాపాడాలని గ్రామస్థులు కోరారు. ఈ మేరకు గురువారం నర్సీపట్నంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గతంలో తమ పెద్దలు సర్వే నెంబరు 39లో 30 సెంట్ల భూమిని బడి, గుడి, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాలు కట్టుకొనుటకు ఇచ్చారన్నారు. ఈ భూమిని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పాక కట్టుకున్నారని, తీసి వేస్తానని చెప్పి నకిలీ డాక్యుమెంట్లు తయారు చేయించుకొని ఇప్పుడు ఆ స్థలంలో కాంపౌండ్ హాలు కడుతున్నారన్నారు. దీంతో తాము నీళ్ల ట్యాంకుకు వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తామంతా ప్రశ్నిస్తే తమను బెదిరింపులకు గురి చేస్తున్నాడని వాపోయారు. ఇప్పటికైనా కబ్జా నుండి మా స్థలాన్ని కాపాడి న్యాయం చేయాలని కోరారు. జనసేన పార్టీ ఇన్చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ ఈ విషయాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, సలాదుల ప్రసాద్, రమేష్. గ్రామస్థులు పాల్గొన్నారు.



# నేటి నుండి పీసా శిక్షణా తరగతులు

**మంచంగపుట్టు ఆస్త్రం ప్రతినిధి:** ముంచంగి పుట్టు మండల పరిషత్ కార్యాలయంలో, వెలుగు కార్యాలయము లో ఈనెల 14 2.2025 నుండి 24.2.2025 వరకు పిసా శిక్షణా తరగతులు నిర్వహించబడునని ఎంపీడీవో మీ సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు పీసా కార్యదర్శి, పిసా వైస్ ప్రెసిడెంట్ వెలుగు సభ్యులు పంచాయతీ కార్యదర్శి అందరూ రోజుకు రెండు సమూహాలుగా 200 మంది సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడునని, నిర్వహణ నిమిత్తం వి సూర్యనారాయణ మూర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వి చిన్నన్న మండల విస్తరణాధికారి శిక్షణా తరగతులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. శిక్షణకు హాజరవు సభ్యులందరికీ మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# చింతలపూడి పంచాయతీలో వైద్య శిబిరం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని చింతలపూడి పంచాయతీ శివారు బోడిగరువు,నేరెళ్లపూడి గ్రామాల్లో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. దేవరాపల్లి పి హెచ్ సి వైద్యాధికారిణి ఈ.పూజ్య మేఘన రోగులను పరీక్షించారు. వాతావరణ మార్పులు కారణంగా వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో హెచ్.ఎస్. జి. పుష్పరాజ్, ఏఎన్ఎం ఎన్.లక్ష్మీదేవి, ఆశా కార్యకర్తలు భవాని, వరలక్ష్మి పాల్గొన్నారు.

# నేడు ముషిడిపల్లిలో 'దుర్గాలమ్మ ఒడ్డు పండగ'

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని ముషిడిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ దుర్గాలమ్మ ఓడ్డు పండగ నిర్వహించనున్నారు. పండగను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమంనిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జడ్పిటిసి కర్రి సత్యం, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు పాల్గొననున్నారు.





# కడుతులలో ప్రారంభమైన హెమ్ జైగో క్రికెట్ టోర్నమెంట్

**ముంచంగి పుట్టు ఆస్త్రం ప్రతినిధి:** మండలంలో గల పనసపుట్టు పంచాయితి కడుతుల గ్రామంలో ఈ నెల 24న జరిగే హెూమ్ జైగో పండగ సందర్భంగా వైసిపి అల్లూరి జిల్లా కార్యదర్శి అరబిరు జగబందు, జోలపుట్టు ఎంపీటీసీ బజ్జంగి కమల చేతులు మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా వైసిపి జిల్లా కార్యదర్శి జగబందు మాట్లాడుతూ.. క్రికెట్ టోర్నమెంట్ ను దిగ్విజయంగా కొనసాగించాలని, ముఖ్యంగా గిరిజన యువత క్రీడల్లో రాణించాలన్నారు. టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి జట్టు బాధ్యత కలిగి ఎటువంటి గొడవలకు తావ్వు నివ్వకుండా క్రికెట్ ఆడలన్నారు. హెూమ్ జైగో పండగ ఘనంగా నిర్వహించు కోవాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి తనకు ఆహ్వానించడం ఆనందంగా ఉందని కడుతుల గ్రామ యువతకు, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ 16 జట్లతో 10 రోజుల పాటు జరగనుంది. ఈ కార్యక్రమంలో పనసపుట్టు పంచాయతీ మాజీ సర్పంచ్ జనం ముల్యా, వైసీపీ నాయకులు బి. భగత్రాం, గ్రామ పెద్దలు కిరసాని సీతారం, కొములు, కిముడు రామదాసు, కిరసాని లొక్కిరం, కిముడు రాంబాబు, త్రినాధ్, రామనాయుడు, గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెూం మంత్రి అనితని కలిసిన గట్రెడ్డి



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని గరిసింగి పంచాయితీ చినగంగవరం గ్రామానికి చెందినజిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు (జి .కె ), రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితని నక్కపల్లిలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ అధికారంలో లేనప్పుడు తెలుగు యువతపై పెట్టిన పోలీస్ కేసులు నుండి విముక్తి కలిగించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి యువకునికి మండల, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలనిహెూం మంత్రిని కొండలరావు ఈ సందర్భంగా విన్నవించారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు ఆయన స్థానిక విలేకరులకు గురువారం తెలిపారు.

ప్రజల అస్త్రం
విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం
14-2-2025




# విద్యకు, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** విద్యకు, విద్యార్థులకు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలను, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాన్ని సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విద్యార్థులను అన్ని విధాలుగా తర్ఫీదు ఇవ్వాలని, క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికయ్యే విధంగా సన్నద్ధం చేయాలని సూచించారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని చెప్పారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ క్రమంలో అక్కడి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. అనంతరం కృష్ణా కళాశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. తర్వాత కృష్ణానగర్ పరిధిలో ఉన్న మలేరియా నియంత్రణ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. మలేరియా నివారణలో భాగంగా వారు పాటిస్తున్న పద్ధతులు, ఇప్పటి వరకు చేపట్టిన చర్యలు, నివేదికలను ఈ సందర్భంగా పరిశీలించారు.పర్యటనలో ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, డీవీఈవో, మలేరియా నివారణ అధికారి, ఇతర అధికారులు ఉన్నారు.

## విశాఖలో శివలింగాన్ని చుట్టేసిన నాగుపాము



**విశాఖపట్నం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** విశాఖలోని రెల్లి వీధిలో చంద్రబాబు నాయుడు కాలనీలో బుధవారం అద్భుత ఘటన చోటు చేసుకుంది. సత్యనారాయణ స్వామి గుడికి వెళ్లే మార్గంలో శివాలయంలోకి నాగుపాము ప్రవేశించింది కొద్దిసేపు గుడిలో తిరుగుతూ లింగాన్ని చుట్టేసి చాలా సేపు అలా ఉండిపోయింది. ఈ సంఘటన చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు. కొంత సమయానికి శివలింగాన్ని వీడి నేమ్మదిగా జారుకుని వెళ్లిపోయింది.

## నందీశ్వరుని మహోత్సవం సందర్భంగా వాలీబాల్ పోటి

**డుంబ్రిగూడ :అస్త్రం ప్రతినిధి:** శ్రీ శ్రీ శ్రీ నందీశ్వరుడి మహోత్సవం (జాతర) డుంబ్రిగుడ మండలం కొర్ర పంచాయతీ లో శనివారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం నుండి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులకు కించమండ. కొర్ర. కితలంగి కి చెందినవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మూడు గ్రామ పంచాయతీలకు చెందిన క్రీడాకారులు పోటీలో పాల్గొనేందుకు ముందుకు వచ్చారని,వీరే కాకుండా ఆశక్తి గల క్రీడాకారులు ఎవరైనా పాల్గొనవచ్చని పోటీలను నిర్వహించు గ్రామపెద్దలు పంచాయతీ సర్పంచ్,ఎంపీటీసీ, వార్డ్ మెంబర్స్,నిర్ణయించారు. కావున ఆసక్తి గలవారు ఈ పోటీల్లో పాల్గొనుటకు ముందుకు రావాలని కోరుతున్నారు.ఈ జాతర కు నెట్ బాల్ కొర్ర యూత్ కమిటీ మెంబర్స్ కి అందజేయడం జరిగిందని, గెలుపొందిన వారికి ఒకటో బహుమతి .రెండో బహుమతి . మూడో బహుమతి . ఉంటుందని, ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ లక్కే అర్జున్ ,ఉపసర్పంచ్ మల్లికార్జున్ ఎంపీటీసీ గుజ్జెల చిరంజీవి, వార్డు మెంబర్స్ పాంగి రామరాజుశెట్టి బుల్లిబాబు



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అభ్యర్థులు సహకరించాలి

## రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి వ్యవహరించాలని రిటర్నింగ్ అధికారి విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హేరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం నామినేషన్ ఉప సంహరణ ప్రక్రియ గడువు ముగిసిన వెంటనే పోటీలో ఉంటున్న అభ్యర్థులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల నియామకంలో, ప్రచారంలో, అనుమతుల విషయంలో అనుసరించాల్సిన విధానాలపై సూచనలు చేశారు. పోటీలో ఉంటున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలను తు.చ. పాటించాలని, ఎక్కడా ఎలాంటి సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాహనాలు, కరపత్రాల ముద్రణ, ప్రచారం వంటి అంశాలకు సంబంధించిన కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సింగిల్ విండో డెస్కు ద్వారా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఇతర జిల్లాల్లో నిర్వహించబోయే ర్యాలీలు, ప్రచారాలకు సంబంధించి ఆయా జిల్లాల ఎన్నికల అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకవేళ రెండు జిల్లాల సరిహద్దులో ఏదైనా కార్యక్రమం నిర్వహించాలన్నప్పుడు తనను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

**నేర చరిత్ర లేనివారిని ఏజెంట్లుగా నియమించుకోవాలి**

ఎటువంటి నేరచరిత్ర లేని వారిని పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించుకోవాలని అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉద్యోగాలు చేస్తున్న వారిని గానీ, రాజకీయ పదవులు ఉన్నవారిని గానీ నియమించుకోరాదని స్పష్టం చేశారు. ప్రచారం విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, కరపత్రాలపై ప్రింటర్, పబ్లిషర్ వివరాలను పొందుపరచాలని సూచించారు. నమూనా బ్యాలెట్ పత్రాలను రూపొందించుకునేటప్పుడు నిబంధనలు పాటించాలని చెప్పారు. జాతీయ జెండా, మతం, కులాన్ని ప్రతిబింబించేలా ఎలాంటి



పత్రాలను రూపొందించకూడదని పేర్కొన్నారు. అలాగే ఓటింగ్ విషయంలో అందరూ జాగ్రత్త వహించాలని, ఓటర్లకు బ్యాలెట్ పత్రం, ఓటింగ్ వేసే విధానంపై అవగాహన కల్పించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన వైలెట్ కలర్ పెన్నును ఉపయోగించి ఓటరు తనకు నచ్చిన వ్యక్తికి ఎదురుగా సంబంధిత రోమన్ లేదా ఆంగ్ల నెంబరు వేయాలని సూచించారు. ఎలాంటి రాతలు రాయకూడదని, టిక్ మార్కులు పెట్టరాదని, అలా చేస్తే ఓటు చెల్లదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలపై అభ్యర్థులు ఓటర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. పోలింగ్ కు 48 గంటల ముందుగా ప్రచారం నిలిపివేయాలని చెప్పారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఏఆర్వో, బీహెచ్ భవానీ శంకర్, ఎన్నికల సెల్ అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- **1/70 చట్టం అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించాలి.**
- **జీవో నంబర్ 3 చట్టభద్దత కల్పించాలి.**
- **చిట్టంపాడు ఎలక్ట్రికల్ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలి?**
- **కూటమి గిరిజన నాయకులు తక్షణమే స్పందించాలి!**
- **పాచి పెంట శాంతకుమారి**




**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, 1/70 యాక్ట్ పటిష్టంగా అమలు చేస్తామని శాసనసభలో ప్రకటించాలనిఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంత కుమారి డిమాండ్ చేశారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత నెల 27న రాజ్యాంగబద్ధంగా నియమితులైన గౌరవ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గిరిజనుల కవచము గుండెకాయ లాంటి 1/70 చట్టాన్ని సవరించాలని ప్రకటించగా 11న ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు అఖిలపక్షముబంధు సంపూర్ణంగా విజయవంతనికి పాల్గొన్న ప్రతి ఒక్క గిరిజన బిడ్డ అందరికీ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గిరిజన ప్రజాగ్రహాన్ని గ్రహించిన ఏపీ ముఖ్యమంత్రి గిరిజన చట్టాలు హక్కులకు భంగం కలిగించామని ప్రకటించారు. అదేవిధంగాఈనెల 24 నుండి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి కూటమి రాష్ట్ర ప్రభుత్వము 1/70 చట్టం పటిష్టంగా అమలు చేస్తామనిస్పష్టమైన ప్రకటన అసెంబ్లీలో తెలియజేయాలని గిరిజనులకు ప్రతిపక్ష హోదాలో ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన హామీ జి ఓ నెంబర్ 3 చట్టబద్ధత కల్పించాలని ఇచ్చిన హామీ అమలు చేయాలి, గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత చట్టం తీసుకురావాలి పాడేరు మెడికల్ కళాశాలలో ఉన్న పోస్టులన్నీ నూరు శాతం గిరిజనుల ద్వారా నే భర్తీ చేయాలని, అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో గుజ్జల చిట్టెంపాడు వివిధ గ్రామాలలో నవయుగ కంపెనీ ఎలక్ట్రికల్ హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతులు కేటాయించింది తక్షణమే రద్దు చేయాలని, రాష్ట్రంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, సూపర్ సిక్స్ హామీలో భాగంగా రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రకటించాలనికాంగ్రెస్ పార్టీ నుండి అసెంబ్లీలో చర్చించి తీర్మానం చేయాలని కూటమి రాష్ట్ర ప్రభుత్వానికి, గిరిజన కూటమి నాయకులకు హైడ్రో పవర్ ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ అనుమతుల సంగతి ఏమిటి అని ప్రశ్నిస్తున్నామని, దీనిపైన కూటమి నాయకుల వైఖరి తెలియజేయాలని స్పందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాచి పెంట చిన్నస్వామి, సమ్మారెడ్డి బంగారు రాజు, చిట్టం నాయక్, బాల బ్రదర్ కార్యకర్తలు, పాల్గొన్నారు.



# రాజోలు పాడు అభివృద్ధిపై గ్రామసభ






**పొన్నులారు : అస్త్రం న్యూస్:** రాజోలు పాడు గ్రామ అభివృద్ధి పై గ్రామ సభ నిర్వహించినట్లు సర్పంచ్ మర్తల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.పొన్నలూరు మండలంలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన(పిఎంఏ జీవై) క్రింద ఎంపికైన రాజోలుపాడు గ్రామ పంచాయతీనిసందర్శించారు.గ్రామ సర్పంచ్ మర్తల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత క్షేత్రస్థాయి సర్వే పై, అభివృద్ధి పనుల గుర్తించు విధానంపై ఎస్సీ కాలనీ చర్చి ప్రాంగనము లో కన్వర్జెన్స్ సమావేశం గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఎంపీడీవో డాక్టర్ పిసుజాత మాట్లాడుతూపొన్నలూరు మండలంలో రాజోలుపాడు, పెద్దవెంకన్నపాలెం గ్రామపంచాయతీ లు పి ఎం ఎ జి వై క్రింద ఎంపికయ్యాయని కేవలమ్ ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన ఈ పథకం సామాజికంగా, ఆర్థికంగా, మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీ ల ప్రజలు వుండాలని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.పి ఎం ఎ జి వైపథకానికి సంబంధించి చర్చించడం జరిగిందని10 డొమైన్స్ లో పొందుపరిచిన 50 ఇండికేటర్ల పై వివరించడం జరిగిందన్నారు 10 డొమైన్స్ కి సంబంధించి ప్రాంగణంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య , ఆరోగ్యం అండ్ సంపూర్ణ పోషణ , హౌసింగ్, ఎలక్ట్రిసిటీ , అంతర్గత రోడ్లు , సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్ ,డిజిటలైజేషన్, లైవ్లీ హుడ్ స్కిల్ డెవలప్మెంట్లి సంబంధించి వివరిస్తూ ప్రస్తుత ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం లో అందిస్తున్న సంక్షేమ ,అభివృద్ధి పథకాలను సమన్వయం చేసుకుంటూ సర్వే, కన్వర్జెన్స్ పనులు గుర్తించాలని వివరించారు.సాంఘిక సంక్షేమ శాఖ పీఎంఏ జెవై పథకం లో 20 లక్షలకు సంభందించి గ్రామ అభివృద్ధి లక్ష్యం ( విడిపి ) లో అంగనవాడి బాత్రూం లకి, అంతర్గత రోడ్లకి , సిసి డ్రైన్లకి , సామాజిక భవనాలు, త్రాగు నీరు కి, డిజిటలైజేషన్ కి పనులు కి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోని వెంటనే త్వరిత గతిన లైన్ అంచనా వేసుకొని పిఎంఏ జీ వై వెబ్సైట్ లో పొందుపరచాలని పంచాయితీ కార్యదర్శులకు చూచించారు. త్వరతరిగతిన అందుబాటులో ఉన్న 20 లక్షలు మేరకు పనులు గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో డాక్టర్ పి సుజాత , మాజీ సర్పంచ్ పిల్లి ఘక్రవర్తి, యర్రా రెడ్డి,పిల్లి రమణా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రమణమ్మ, సుబ్రహ్మణ్యం, సచివాలం సిబ్బంది , ఎస్సీ కాలనీ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

